రక్త పరీక్షతో క్యాన్సర్ గుర్తింపు

- తెలుగు రాష్ట్రాల్లో మొదటిసారిగా ఎర్లీ క్యాన్సర్ డిటెక్షన్ విభాగాన్ని ప్రారంభించిన 'కాంటినెంటల్'

కొండాపూర్, ఫిబ్రవరి 24 : క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించి సరైన వైద్యం అందిస్తే ప్రాణాలను కాపాడుకోవచ్చని, అంతటి మహా మ్మారిని కేవలం రక్త పరీక్ష ద్వారా గుర్తించడం గర్వించదగ్గ విషయమని కాంటినెంటల్ దవాఖానల ఫౌండర్, చైర్మన్ డాక్టర్ గురుఎన్‌రెడ్డి అన్నారు. శనివారం మాదాపూర్‌లోని ఓ హోట ల్‌లో ఏర్పాటు చేసిన 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ క్యాన్సర్ ప్రివెన్షన్ అండ్ ఎర్లీ క్యా న్సర్ డిటెక్షన్' విభాగం ప్రారంభోత్స వంలో ఆయన మాజీ డబ్ల్యూహెచ్ఓ క్యాన్సర్ ప్రోగ్రామ్ డైరెక్టర్ ప్రొఫెసర్ కార్‌లో సికోరాతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేవలం రక్త పరీక్ష ద్వారా క్యాన్సర్ వ్యాధిని గుర్తించడం గర్వించదగ్గ విష యమన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఈ సేవలను మొదటిసారిగా కాంటినెం టల్ దవాఖాన ప్రారంభించడం అభి నందనీయమన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ అన్నస్యూహ్, కాంటినెంటల్ దవాఖాన వైద్యులు పాల్గొన్నారు.

కరెంట్ కోతల్లేకుండా చర్యలు : డీఈ

బాలానగర్, ఫిబ్రవరి 24 : వేసవి కాలంలో ప్రజలకు కరెంట్ కోతల్లే కుండా చర్యలు చేపడుతున్నట్లు బోయిన్‌పల్లి విద్యుత్ డీఈ భిక్షపతి అన్నారు. శనివారం బాలానగర్ ఏడీఈ సూర్య ప్రకాశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యుత్ సమీక్షా సమా వేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజ రయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవి దృష్ట్యా విద్యుత్ కోతలు రాకుండా ప్రత్యేక చర్యలు చేప డుతున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది అప్రమ త్తంగా ఉండాలని సూచించారు. కార్య క్రమంలో ఏఈలు మౌనిక, రాణిబా యి, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

సమాజ సేవ అభినందనీయం



సినాప్సిస్ సంస్థ డైరెక్టర్ నరేంద్రను అభినందిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

మియాపూర్, ఫిబ్రవరి 24 : శేరిలింగంపల్లి నియోజకవర్గం భారీ ఐటీ పరిశ్రమలకు పెట్టింది పేరని.. తమ వ్యాపార వాణిజ్యం లావాదేవీలతోపాటు సమాజహితమైన కార్యక్ర మాలను విస్తృతంగా నిర్వహించాలని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. తమ లాభాల్లో కొంతమేర కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద ప్రజావసరాలకు వెచ్చించా లని పిలుపునిచ్చారు. ఇప్పటికే ఇలా చేస్తున్న సంస్థలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని జడ్పీ ఉన్నత పాఠశాలతోపాటు ప్రాథమిక పాఠశాలలో సినా ప్సిస్ సాఫ్ట్‌వేర్ సంస్థ సౌజన్యంతో నిర్మాణ్.ఆర్ట్ ఆధ్వర్యంలో సీఎస్ఆర్ కింద ఏర్పాటు చేసిన సోలార్ వ్యవస్థ, అదనపు తరగతి గదులు, సైన్స్ ల్యాబ్, గ్రీన్ బోర్డులను కార్పొరేటర్ ఉప్ప లపాటి శ్రీకాంత్, సంస్థ ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లా డుతూ.. నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందిస్తున్న సర్కారు పాఠశాలల్లో మరిన్ని మౌలిక వసతుల కల్పనకు సినాప్సిస్ సంస్థ సీఎ స్ఆర్ కింద ఔదార్యం చూపడం అభినందనీ యమని, మిగిలిన సంస్థలకు ఆదర్శ ప్రాయమ న్నారు. ఎన్నో సంస్థలు ఇప్పటికే ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తు న్నాయన్నారు. దాతల ఔదార్యాన్ని సద్విని యోగం చేసుకుని విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే గాంధీ పిలుపునిచ్చారు. ఈ సంద ర్భంగా సినాప్సిస్ సంస్థ సైట్ డైరెక్టర్ నరేంద్రను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మేనేజర్ నర్సింహా, నిర్మాణ్ సంస్థ ప్రతినిధి అనురాధ, శ్రీభార్గవ రామ్, భగవాన్, హెచ్ఎం వసుంధరాదేవి, బాల్‌రెడ్డి, మదన్‌మో హన్, సత్యనారాయణ, వీణ, గౌసి యా పార్టీ నేతలు కిరణ్, శ్రీనివాస్, ప్రసాద్, చంద్రిక, మహేందర్, ఖాజా, స్వరూప, ముజీబ్, రోషన్, తిమ్మరాజు, శ్రీశైలం, రాజు, సాయి, శివ, నరేశ్, బాబు, చిరు పాల్గొన్నారు.

ఆంజనేయ ఆలయంలో పూజలు

కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని పాపారా యుడు నగర్ కాలనీలోని సంజీవ ఆంజనేయ

- ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ
- ప్రభుత్వ పాఠశాలలో సినాప్సిస్ మౌలిక వసతులు ప్రారంభం

ఆలయ ప్రథమ వార్షికోత్సవంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ఎమ్మెల్యే గాంధీ శనివారం పాల్గొని పూజలు నిర్వహించారు. సంజీవరెడ్డి, శ్రీనివాస్, ప్రసాద్, రాజేందర్, కా శీనాథ్, నర్సింగరావు, భాస్కర్‌రెడ్డి, వెంకట్‌రా వు,భాస్కర్‌రావు, దేవేందర్‌రావు పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం

కొండాపూర్ : క్రీడలతో మానసికోల్లాసం, శారీరక దృఢత్వం మెరుగవుతాయని శేరిలింగం పల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. శని వారం చందానగర్ డివిజన్ దీప్తిశ్రీనగర్ కాలనీ దీప్తిశ్రీనగర్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన బ్యాడ్మింటన్ ప్రీమియర్ లీగ్ -2024 విజే తలకు ఆయన బహుమతులను అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. ఆటలతో మాన సిక, శారీరక ఒత్తిళ్లను తగ్గించడంతోపాటు స్నేహ భావాలు పెరుగుతాయన్నారు. గెలుపొందిన జట్లతోపాటు ఓడిన జట్లను ప్రత్యేకంగా అభినం దించారు. మియాపూర్ కార్పొరేటర్ శ్రీకాంత్, చందానగర్ డివిజన్ అధ్యక్షుడు రఘునాథరెడ్డి, శ్రీనివాస్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

మేడారంలో సమ్మక్క-సారక్కలకు ఎమ్మెల్యే కృష్ణారావు బంగారం సమర్పణ

మేడారంలోని వనదేవతలైన సమ్మక్క-సారలమ్మలను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధ వరం కృష్ణారావు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. శనివారం సమ్మక్క సార క్కలు వనప్రవేశం చేసే పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారావు తులాభారంతో 80 కేజీల బంగారం (బెల్లం)ను సమర్పించి అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలను చల్లగా చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, దొడ్ల వెంకటేశ్‌గౌడ్, మామిడాల రవీందర్‌రెడ్డి తది తరులు ఉన్నారు.

– కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 24

పారిశుధ్య కార్మికులకు అభినందన

మూసాపేట సర్కిల్ పరిధి లోని పారిశుధ్య విభాగంలో అంకితభావంతో పనిచేస్తున్న ముగ్గురు ఎస్ఎఫ్ఏలు కె.నాగ రాజు(మూసాపేట), ముక్క శివకుమార్ (ధర్మారెడ్డి కాలనీ), కుమార్(కేపీహెచ్‌బీ కాలనీ), ఆరుగురు ఆర్‌పీలు యమునా, సంధ్యారాణి, కళావతి, కవిత, రాధారాణి, విజయలక్ష్మిలను నగర కమిషనర్ రొనాల్డ్‌రాస్, మేయర్ విజయలక్ష్మి, జడ్సీ అభిలాష అభినందిస్తూ... ప్రశంసాపత్రాలను అందించారు. కార్యక్రమంలో సర్కిల్ ఉప కమి షనర్ రమేశ్, ఏఎంహెచ్‌వో సాల్మాన్‌రాజ్ ఉన్నారు.

– కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 24

నాలెడ్జ్ హబ్‌గా సెయింట్ మార్టిన్ కళాశాల

కళాశాల చైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి



విక్టోరియా యూనివర్సిటీతో ఒప్పందం కుదుర్చున్న సెయింట్ మార్టిన్ కళాశాల యాజమాన్యం

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 24: అంతర్జాతీయ స్థాయిలో అధునాతనమైన మార్పులకు అను గుణంగా ఔత్సాహిక యువ పారిశ్రామిక వేత్త లకు నిలయంగా దూలపల్లి సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కళాశాల నాలెడ్జ్ హబ్‌గా నిలువ నున్నదని కళాశాల చైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల కళాశాలలో అండర్ గ్రాడ్యుయేషన్ స్థాయిలో విదేశీ విద్యను అభ్యర్థించేందుకు విద్యార్థులకు స్థాని కంగానే ఉంటూ అక్కడి అధునాతనమైన నాలె డ్జ్‌ని అందించాలనే సంకల్పంతో పేరుగాంచిన యూనివర్సిటీలతో అనుసంధానం చేసుకో వడం ఇక్కడి విద్యార్థులకు అదృష్టమన్నారు. దీనిలో భాగంగానే ఆస్ట్రేలియాలోని విక్టోరియా విశ్వవిద్యాలయంతో దూలపల్లి సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కళాశాల మధ్య అనుసం ధానం కుదుర్చుకునేందుకు గాను కళాశాల గ్రూప్ డైరెక్టర్ ప్రొ.సంతోష్‌కుమార్‌పాత్ర, డైరె క్టర్ జి.చంద్రశేఖర్ విక్టోరియా యూనివర్సిటీ సీఈఓ రూపేష్, గ్లోబల్ హెడ్ డా.ఆండ్రూబ్యూ దంతో ఆస్ట్రేలియాలో ఒప్పందాన్ని కుదుర్చుకు న్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డా.మర్రి లక్ష్మణ్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేస్తూ ఇలాంటి సదవకాశాన్ని విద్యార్థులు సద్విని యోగం చేసుకోవాలని కోరారు.

మానవతావాదం, విజ్ఞానంపై నేటి యువత దృష్టి పెట్టాలి

మాదాపూర్, ఫిబ్రవరి 24 : కొండాపూర్‌లోని సీఆర్ ఫౌండేషన్‌లోని నీలం రాజశేఖర్ రెడ్డి పరిశో ధన కేంద్రంలో అస్పర్ భాషా, డాక్టర్ బీవీ విజయ లక్ష్మి ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమాన్ని పరిశోధన కేంద్రం డైరెక్టర్, డాక్టర్ కె.పూర్ణచంద్రరావు, ఎకనా మిస్ట్ పాపారావు, రిటైర్డ్ కమర్షియల్ ట్యాక్స్ అధి కారి తుమ్మ భాస్కర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారం భించారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.పూర్ణచంద్ర రావు మాట్లాడుతూ.. విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. భావ్యం స్కూల్ విద్యార్థులు నృత్య నాటికలు, పాటలు, నూతన ఆవిష్కరణలు వంటి వాటిపై పరిశోధనలు జరిపారు. అనంతరం విద్యార్థులు, యువతకు వ్యక్తిత్వ వికాస పోటీలు నిర్వహించి 'ఈనాడు మనిషికి కావాల్సినవి, ఏం కావాలి, శాస్త్ర విజ్ఞానం, మూఢనమ్మకాలు' అనే అంశంపై జరిగిన పోటీలో 11మంది యువతీయు వకులు పాల్గొన్నారు. న్యాయనిర్ణేతలు విజేతలను ఎంపిక చేసి బహుమతులను అందజేశారు. కార్య క్రమంలో సీఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు నారాయణ, పలువురు సీఆర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

సంక్షేమ సంఘం నేతలతో సమావేశమైన కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ

దుండిగల్, ఫిబ్రవరి 24 : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్నామని కుత్బు ల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, దుండి గల్ మున్సిపాలిటీ కౌన్సి లర్ శంభీపూర్ కృష్ణ అన్నారు. శంభీపూర్‌లోని ఆయన కార్యాలయం వద్ద దుండిగల్ మున్సిపా లిటీకి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, వివిధ వార్డులకు చెందిన ప్రజలు, సంక్షేమ సంఘాల నేతలు శనివారం కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణను మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిం చాలని వినతిపత్రాలు అందజేశారు. పరిష్కా రానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శనలు

కొండాపూర్, ఫిబ్రవరి 24 : వారాంతపు సాంస్కృతిక ప్రదర్శనల్లో భాగంగా శనివారం మాదాపూర్‌లోని శిల్పారామంలో పలువురి నృత్యకారుల ప్రదర్శనలు సందర్శకులను ఆద్యంతం ఆకట్టుకున్నాయి. ప్రదర్శనల్లో కందుల కూచిపూడి నాట్యాలయం గురు వులు జి.రవి శిష్య బృందం మూషిక వాహన, పుష్పాంజలి, నమశ్శివాయతే, గరుడ గమన, జనుత శబ్దం, అష్టపది, కృష్ణ శబ్దం, రామా యణ శబ్దం అంశాలను నృత్యకారులు ఆద్య, కీర్తి, పూజ్య, హర్షిత, ప్రణవి, అక్షిత, మణి మాల, హేమ, శ్రీయ, తన్మయి, మధు వైష్ణవి, కృతి, లలిత, సుప్రియ, కనిష్క, వెళ్లి, సాహితి, సంహిత, లేఖ, తరిని, జోషిలు కూచిపూడి నృత్యరూపకంలో నర్తించిన తీరు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

మహిళా సంఘం ఆధ్వర్యంలో వేడుకలు

నిజాంపేట కామాక్షి బ్రాహ్మణ సంఘ మహిళా కార్యవర్గ సమావేశం శనివారం నిజాంపేట రోడ్డులోని సంస్థ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం మహిళా ప్రతినిధులు మాట్లాడుతూ.. మార్చి 3న సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్స వం నిర్వహించనున్నట్లు, పెద్ద ఎత్తున మహి ళలు హాజరు కావాలని కోరారు. సామాజిక సేవలను విస్తృతంగా నిర్వహిస్తున్న పీఎస్ఎ స్వీ ప్రసాద్ మల్కాజిగిరి పార్లమెంటు స్థానం నుంచి పోటీలో ఉంటున్నందున సంఘం తర పున సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ మేరకు ఏకగ్రీవ తీర్మానం చేశారు. కార్యక్ర మంలో సంఘం ప్రతినిధులు శంకర్‌శర్మ, నర్సింహారావు, మహిళా విభాగం కార్యదర్శి భువనేశ్వరి, కల్యాణి, జయశ్రీ, కుమారి తెన్నేటి రమణ తదితరులు పాల్గొన్నారు.

– మియాపూర్, ఫిబ్రవరి 24

చెత్తను తొలగించిన విద్యార్థులు

కొండాపూర్, ఫిబ్రవరి 24 : దృష్టి ఫౌండేషన్, డిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యా ర్థులు సంయుక్తంగా శనివారం గచ్చిబౌలి డివి జన్ పరిధిలోని ఖాజాగూడ చెరువు పరిశుభ్ర తకు నడుం బిగించారు. శనివారం ఫౌండేషన్ సభ్యులు, విద్యార్థులు చెరువుతో పాటు పరి సరాల్లో పేరుకుపోయిన వ్యర్థాలను శుభ్రం చేశారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రతి ఒక్క రిలో అవగాహన కలిగి ఉండాలని, ఇంటిని ఎలా శుభ్రంగా ఉంచుకుంటామో, అదే విధంగా బహిరంగ ప్రదేశాలను సైతం చూసు కోవాలంటూ విద్యార్థులు అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో దృష్టి ఫౌండేషన్ సభ్యురాలు చరిష్మ ఆకృతి, డైరెక్టర్లు ఏలిజబిత్ జార్జి, మిచెల్ జోషి, పూజిత, సిద్ధార్థ్, రిషబ్, తదితరులు పాల్గొన్నారు.

– కొండాపూర్, ఫిబ్రవరి 24

భవనం పైనుంచి పడి కార్మికుడి మృతి

దుండిగల్, ఫిబ్రవరి 24:నిర్మా ణంలో ఉన్న బహుళ అంతస్తుల భవ నం పైనుంచి పడి ఓ వలస కార్మికుడు మృతి చెందిన సంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకు న్నది. పోలీసులు తెలిపిన ప్రకారం.. ఒడిశాలోని గాంజాం ప్రాంతానికి చెం దిన రమేశ్‌చంద్ర ప్రదాన్(50) సికింద్రా బాద్‌లోని లాలాపేట్‌లో కుటుంబ స భ్యులతో నివాసముంటూ తాపీమేస్త్రీగా పనిచేస్తున్నాడు. గతకొన్ని రోజులుగా అతడు దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, బహదూర్‌పల్లిలోని గ్రీన్‌హిల్స్ కాలనీలో ఓ బహుళ అంతస్తుల భవన నిర్మాణ పనులు చేస్తున్నాడు. శనివారం పను లకు వచ్చిన రమేశ్‌చంద్ర నాలుగో అం తస్తులో పనిచేస్తుండగా..ప్రమాదవశా త్తు మధ్యాహ్నం భవనం పైనుంచి కింద పడ్డాడు. తోటి కార్మికులు గమనించి సమీపంలోని ఓ వైద్యశాలకు తరలిం చగా..సాయంత్రం చికిత్స పొందు తూ మృతి చెందాడు. పోలీసులు కేసు న మోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృ తుడికి భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు.

మూఢనమ్మకాలపై అవగాహన

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 24 : కొంపల్లి శివశివానీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ పీజీడీఎం విద్యార్థులు శని వారం సమాజసేవలో నిమగ్నమ య్యారు. విద్యార్థులు తరగతి గదికే పరి మితం కాకుండా సమాజంలో డిజిటల్ రంగంలో రాణించేలా వారిలో చైతన్యం తీసుకొచ్చేందుకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు డిజిటల్‌పై అవగాహన కల్పిస్తుంటారు. అనంతరం గ్రామాల్లోని ప్రజలకు మూఢనమ్మకాలు.. ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు వివరిం చారు. కళాశాలకు చెందిన విద్యార్థులు, యాజమాన్యం పాల్గొన్నారు.

ఇంట్లో చెత్తను చెత్త బండిలోనే వేద్దాం

కొండాపూర్, ఫిబ్రవరి24:ఇంట్లోని చెత్తను, చెత్త బండిలోనే వేద్దామంటూ మహిళా సంఘాల ఆధ్వర్యంలో శనివా రం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్‌నగర్‌లో మహిళా సంఘం ప్రతిని ధులతో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్తను పారవేయకూడని, అలాంటి వా రికి అవగాహన కల్పించేందుకు కృషి చే యాల్సిందిగా మహిళలకు సూచించా రు. జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసిన చెత్త ఆ టోలను వినియోగించుకోవాలని తెలిపా రు.మహిళలతో ప్రతిజ్ఞ చేయించారు. మ హిళా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

నల్లగుట్ట మల్లికార్జునస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేస్తా

కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, గురుస్వామి, సోమేశ్‌యాదవ్, తదితరులు

దుండిగల్, ఫిబ్రవరి 24 : గాజులరా మారం డివిజన్ నల్లగుట్ట భ్రమరాంభ మల్లి కార్జునస్వామి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు సాయశక్తుల్లా కృషి చేస్తానని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ హామీ ఇచ్చారు. శనివారం ఆలయంలో బీఆ ర్ఎస్ పార్టీ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు, శివగురుస్వామి దూదిమెట్ల సోమేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో 23వ ద్వాదశ జ్యోతిర్లింగ శివపూజా మహోత్సవ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. ఈ వేడుకల్లో శివస్వాముల శివనామస్మరణంతో మార్మో గింది. ఆలయానికి ఇటీవల రెండు రోడ్లు వేసి భక్తుల కోసం రెండు రోడ్లు వేసినందుకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను ప్రత్యేకంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భక్తుల సౌక ర్యార్థం కోసం మరిన్ని మౌలిక సదుపాయా లతో పాటు ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు తగు చరయ్లు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరిశె శ్రీనివాస్ యాదవ్, మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటే శ్వర్‌రావు, ఆయా డివిజన్ అధ్యక్షుడు విజయ రాంరెడ్డి, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్,సీనియర్ నాయకుడు బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, సంజీవరెడ్డి, తెలంగాణ సాయి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 24 : కూకట్‌పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ అన్నారు. శనివారం కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ బండి రమేశ్, ఎ బ్లాక్ అధ్యక్షుడు పట్లోళ్ల నాగిరెడ్డిల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ సమ క్షంలో మూసాపేట సీనియర్ నాయ కులు గ్రామ మాజీ సర్పంచ్ తూము శ్రీనివాస్‌రావు, కర్క పెంటయ్య, ఎల్ల రావు, నాగరాజు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపా లన ప్రారంభమైందని, అర్హులైన పేద లందరికీ సంక్షేమ పథకాలను అందిం చాలని కోరారు. కాలనీ, బస్తీల్లోని ప్రజ లకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించాలని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం పనిచేయాలని పిలు పునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు సూరజ్‌తివారి, ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బుచ్చిబాబు, రాజి రెడ్డి, పాండు, అశోక్, సంతోష్‌కుమార్ తదితరులు ఉన్నారు.

ఎన్నికల నిర్వహణపై ఏఆర్ఓలకు శిక్షణ

ఏఆర్ఓలకు శిక్షణ ఇస్తున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి సైదులు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 24 : జరగబోయే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాల మేరకు శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఏఓఆర్ఓలు, పోలీస్ విభాగం ఉన్నతాధికారులకు శిక్షణా తరగతులు జరిగాయి. ఈ శిక్షణలో నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పులి సైదులు హాజరై ఎన్నికల కోడ్ వచ్చే లోపు కేంద్ర ఎన్ని కల సంఘం ఇచ్చిన ఆదేశాలను అనుసరిస్తూ ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలన చేసి, సజా వుగా ఎన్నికలను నిర్వహించేలా సమష్టి కృషితో ముందుకెళ్లాలని సూచించారు. ఆయా విభాగాలకు కేటాయించిన విధులను సకా లంలో పూర్తి చేయడంతో పాటుగా ఓటర్ల పరి శీలన, పోలింగ్ కేంద్రాల నిర్వహణ, బ్యాలెట్ బాక్స్‌ల భద్రతా వంటి అనేక పలు అంశాలను చర్చిస్తూనే ఆయా పార్టీల నుంచి వచ్చే అభ్యర్థ నలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా ప్రతి ఒక్కరు బాధ్యతతో పని చేయాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ఓలు, పోలీస్ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ముంపు నివారణకు చర్యలు

వరద నివారణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

బాలానగర్, ఫిబ్రవరి 24 : వరద ముంపు నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు బాలానగర్ డివిజన్ కార్పొ రేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని దిల్‌ఖుష్ నగర్‌లో నూతనంగా చేపట్టిన నాలా అభివృద్ధి పనులను జీహెచ్ఎంసీ అధికా రులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సౌకర్యార్థం బాలానగర్ డివిజ న్‌లో చేపట్టిన అభివృద్ధి పనులతో డివి జన్ రూపురేఖలు పూర్తిగా మారిపోయా యని తెలిపారు. వరద ముంపు నివా రణ పనులను సకాలంలో పూర్తి చేయా లని సంబంధిత అధికారులకు సూచిం చారు. ఏఈ రషీద్, కాలనీ మాజీ అధ్య క్షుడు మోసిన్, నాయకులు మహ్మద్ ఖాజా, మహ్మద్ సలావుద్దీన్, మహ్మద్ ఫరూక్, తదితరులు పాల్గొన్నారు.

పార్కుల్లో కనీస సౌకర్యాలు ఉండాలి : జడ్సీ

అధికారుల సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జడ్సీ అభిలాష

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 24 : జీహెచ్ ఎంసీ పార్కుల్లో కనీస సౌకర్యాలు ఉండేలా వెంటనే చర్యలు తీసుకోవాలని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అన్నారు. శని వారం జోన్ కార్యాలయంలో డీసీలు, ఇంజి నీరింగ్, పారుశుధ్యం, ఉద్యానవనం, ఎంట మాలజీ, పలు విభాగాల అధికారులు, సిబ్బం దితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఐదు సర్కిళ్ల పరిధిలోని పార్కుల్లో సర్వే చేసి విద్యు త్, వీధి దీపాలు, బెంచీలను ఏర్పాటు చేసి, తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. పార్కుల్లో చట్ట వ్యతిరేక కార్యక్రమాలను నిరో ధించాలన్నారు. కాలనీలు, బస్తీల్లో డీసీలు, విద్యుత్ సిబ్బంది పర్యటించి వెలగని వీధి దీపాలను గుర్తించాలన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై 24 గంటల్లోగా స్పందిం చాలన్నారు. పారుశుధ్య సిబ్బంది ఉదయం 6 గంటలకు తప్పనిసరిగా విధుల్లో ఉండాల న్నారు. రానున్న రంజాన్ పండుగను దృష్టిలో పెట్టుకుని మసీదుల వద్ద ప్రత్యేక లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. తరచుగా కార్పొరే టర్లు, కాలనీ, బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ నేత లతో సమావేశాలు నిర్వహించి సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలన్నారు. అనధికార నిర్మాణాలను నిలిపివేయాలని పేర్కొన్నారు. ఫుట్‌పాత్, రోడ్డు ఆక్రమణలను వెంటనే తొల గించాలన్నారు. స్వచ్ఛ ఆటోలు ప్రతి ఇంటికి వెళ్లాలని, జీ